


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 41
సంచిక : 171
పేజీలు : 3
శుక్రవారం, మార్చి 13, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# జీవి మాల్ గోల్ మాల్

**• ఎంఆర్పీ ధర - రూ , 1999**

**• స్టిక్కర్లు అతికించిన ధర - రూ, 2499**

**టీ మీడియా, మార్చి 12, మణుగూరు:**వస్త్ర ప్రపంచంలో "రారాజు" అని చెప్పుకుంటూ భారీ ప్రకటనలు చేస్తున్న ఒక ప్రముఖ వస్త్ర దుకాణంలో వినియోగదారులను మోసం చేస్తున్న ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో వెలుగులోకి వచ్చింది. మెరిసే లైట్లు, ఆకర్షణీయమైన ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటూ, అసలు ధర కంటే ఎక్కువ ధరలను స్టిక్కర్లతో అతికించి "వన్ ప్లస్ వన్" ఆఫర్ పేరుతో కస్టమర్ల జేబులకు చిల్లు పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవల ఒక కస్టమర్ మణుగూరులోని జీవి మాల్‌లో ఉన్న వస్త్ర దుకాణానికి వెళ్లి బెడ్‌షీట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నించారు. అక్కడ రూ, 2499 -- వన్ ప్లస్ వన్ ఆఫర్" అని చెప్పగా, ఆ వస్తువుపై కంపెనీ ముద్రించిన అసలు ధర మాత్రం రూ, 1999గా ఉన్నట్లు గుర్తించారు. దీనిపై కస్టమర్ ప్రశ్నించగా, "ఈ రేటుకే ఆఫర్ వర్తిస్తుంది" అంటూ నిర్వాహకులు సమాధానం ఇచ్చి విషయం కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా ఎంఆర్పీ అంటే గరిష్ట చిల్లర ధర అయినప్పటికీ, దానికంటే ఎక్కువ ధర నిర్ణయించి అదే రేటుకు కొనాలని వినియోగదారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలా మెరుపు ఆఫర్ల పేరుతో అమాయక వినియోగదారులను, ముఖ్యంగా ఆదివాసీ, బడుగు బలహీన వర్గాల ప్రజలను దోచుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వినియోగదారులు ప్రశ్నిస్తే "ఎవరికి చెప్పుకుంటే చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు కూడా దిగుతున్నారని బాధితులు అంటున్నారు.ఇలాంటి బడా కంపెనీలపై వినియోగదారుల హక్కులను కాపాడేందుకు సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రాణాలు విడిచిన ప్రాణ స్నేహితులు..



2లో...

# కేజీ గ్యాస్ ధర రూ.150లు

**-14.2 కిలోలు సిలిండర్ 1500**

**-అక్రమ ఫిల్లింగ్ లు,బ్లాక్ మార్కెటింగ్**

**టీ మీడియా, మార్చి 12, ఖమ్మం** : ముందే దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరత నెలకొంది. ఇతర దేశాల్లో యుద్ధం కారణంగా ఈ సమస్య నెలకొంది. అయితే ముందే గ్యాస్ కొరతతే ఇబ్బందిగా ఉంటే ఇదే సమయాన్ని ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు బ్లాక్ మార్కెట్లో సిలిండర్లను అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.గృహ అవసరాలు సిలెండర్ రు 1500లు,రిఫిల్లింగ్ లో కేజీ 150 ధర పలుకు తోంది.జిల్లా లో 7 లక్షల వరకు వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇవి కుటుంబాలు సంఖ్య కంటే ఎక్కువ.

### అక్రమ రిఫిల్లింగ్

చట్ట విరుద్ధంగా ఖమ్మం నగరం లోని రావి చెట్టు బజారు లో గ్యాస్ రిఫిల్లింగ్ కొనసాగుతోంది. మూడు కంపెనీలకు చెందిన డీలర్లు వాహనాలు నేరగ వచ్చి వీరికి గృహ అవసరాలు కు ఉపయోగించే సిలెండర్ లు (14.2.కేజీవి )రు 1200 లు గతంలో ఇచ్చే వారు ప్రస్తుతం రు 1500లు చేసారు.రిఫిల్లింగ్ లో గురువారం వరకు కేజీ గ్యాస్ రు 150 లు వరకు నడిచింది.ఇంకా పెరుగుతుంది అని అన్నారు.

### వాణిజ్య అవసరాలుకు గృహా కనెక్షన్

గృహ అవసరాలు కు వినియోగ దారులు కు అందాల్సిన సిలెండర్ వాణిజ్య అవసరాలు కు




అమ్ముతున్న వైనం నగరం లో బైట పడింది. ఈ విషయము లో యూనియన్ నెత గ పెరు ఉన్న కిరణ్ గ్యాస్ ఏజెన్సీ హేపీ ముందు వరుస లో ఉంది.వంట గ్యాస్ కొరత కాలం లో కూడా నగరం లోని మరో నేత కు చెందిన రవిచంద్ర గ్యాస్ ఏజెన్సీ (ఇండెన్ )వ్యాన్ లో ని 5 గృహ కనెక్షన్ సిలెండర్ లు బ్రాహ్మణ బజారు సెటర్ లో ఉన్న ఒక బేకరీ లోన ఇవ్వడం గమనార్హం.అంతకు ముందు సి సి కేమరాలు లేని ప్రదేశం నుండి ఈ సలెండర్ లు అదే ఏజెన్సీ కి చెందిన మరో వ్యాన్ నుండి డెలివరీ తీసుకోన్నారు.ఇటువంటి వి 3 రోజులు నుండి రాత్రి,పగలు లేకుండా జరుగుతున్న యి.అసలైన వినియోగ దారులు కు అందడం లేదు.

### సిసి కెమెరాలో నిక్షిప్తం

ఏజెన్సీ దారులు కొంతమంది చేస్తున్న అక్రమ విక్రయాలు అన్ని ఆయా ప్రాంతాలోని సి సి కెమెరాల్లో నిక్షిప్తం అయ్యాయి.అధికారు లు వాటిని పరిశీల న చేసే ప్రయత్నం చేయడం



లేదు.కారణం డిలర్లు తో కొంతమంది అధికారు లు కు ఉన్న సమందా లు అనేది తెలుస్తోంది .గ్యాస్ సిలిండర్ నిబంధనలు 2016 లోని నియమం 43 ప్రకారం గ్యాస్ సిలిండర్లను నింపడానికి చేసుకోవడానికి లైసెన్స్ అవసరం . డిస్ట్రిబ్యూటర్‌షిప్ పరంగా తప్పు చేసిన పంపిణీదారుపై చర్య తీసుకోబడుతుంది.



# ప్రజల దీవెనలతోనే ఈ స్థాయికి చేరుకున్నాం

**- నిధుల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి**

**శిక్షణ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**టీ మీడియా, మార్చి 12, ఖమ్మం బ్యూరో:**రాజకీయాల్లోకి మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మన గ్రామం, మన వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలి. ఆ ఆత్మీయతే మనం సంపాదించుకునే అసలైన ఆస్తి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### అభివృద్ధికి బాటలు వేద్దాం

గ్రామ పంచాయతీల బలోపేతం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. "గడిచిన కొద్ది రోజుల్లోనే పంచాయతీల ఖాతాల్లోకి గణనీయంగా నిధులు జమ అయ్యాయి. మార్చి ఆఖరు నాటికి మరిన్ని నిధులు రాబోతున్నాయి. ఈ నిధులను ఒక ప్రణాళికాబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగించాలి. మన సొంత డబ్బును ఎంత జాగ్రత్తగా వాడుకుంటామో.. ప్రజా ధనాన్ని కూడా అంతే బాధ్యతగా కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలి" అని సర్పంచులకు సూచించారు.

### సమన్వయంతో సమస్యల పరిష్కారం

అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి కోరారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనలో చిన్నపాటి సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

### అందరి లక్ష్యం ప్రజా శ్రేయస్సే




"ఎన్నికల వరకే రాజకీయాలు.. గెలిచిన తర్వాత మనమంతా ప్రజల సేవకులం. పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులకు



మిగతా 3లో



# మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**-మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**టీ మీడియా, మార్చి 12, కూసుమంచి**:మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కుట్టు మిషన్లు ఉచితంగాపంపిణీచేస్తుందనిరాష్ట్రరెవెన్యూ,సమాచార,గృహనిర్మాణశాఖలమంత్రివర్యులుపొంగులేటిశ్రీనివాసరెడ్డితెలిపారు.మంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు రంజాన్ గిఫ్ట్ పాకెట్స్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ముస్లిం మైనారిటీ మహిళలకు

మిగతా 3లో



## నూతన దంపతులను ఆశీర్వదించిన బానోతు మంజుల మదన్ లాల్

**టీ మీడియా,మార్చి12,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలంలోని గిద్దెవారిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు పొడుగు హరీష్ -- అనూషల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోతు మంజులమదన్ లాల్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ వివాహ వేడుకలో గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డొంకెన రవీందర్, భూక్యా చందు, బానోతు రాజేష్, ధారవత్ వికాస్, జడల కళ్యాణ్, జుంకీలాల్, శంకర్, బర్మావత్ కోటి, మూతి కోటేశ్వరరావు, సోది కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 5వ వార్డుఅద్దం లా తీర్చిదిద్దుతా

**- కౌన్సిలర్ భానోత్ నాగేంద్ర ప్రసాద్**

**టి మీడియా,మార్చి 12,ఖమ్మం రూరల్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ లోని 5వ వార్డు నీ కౌన్సిలర్ బానోత్ నాగేంద్ర ప్రసాద్ డ్రైనేజీ పనులను దగ్యర ఉండి 5వ వార్డు లోని డ్రైనేజీ నీ మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు. బుధవారం పనులు జరుగుతున్న ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహనదారుల రకపోకలకు ఇబ్బందులు జరుగుతున్న నేపథ్యంలో పనులను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వతంగా నీరు వెళ్లే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ సిబ్బంది మరియు శానిటైజేషన్ కిరణ్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో పాతకమలాపురం సర్పంచ్ మృతి

**నివాళ్లు ఆర్పించి పాడె మోసిన ఎమ్మెల్యే**



**టీ మీడియా,మార్చి12,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలం పాతకమలాపురం సర్పంచ్ చీమ్నతండాకు చెందిన తేజావత్ బాబురావు(46) గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందాడు. చాతిలో నొప్పి ఉందని ఖమ్మంలో ఆసుపత్రిలో చూపించుకున్న బాబురావు ఇంటికి వచ్చాడు. రాత్రి ఒక్కసారే గుండెపోటు వచ్చి కుప్పకూలి పోయాడు. కుటుంబసభ్యులు గమనించి అతనిని ఆసుప్రతికి తరలించే లోపే మృతి చెందాడు. సర్పంచ్ బాబురావు మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి నివాళ్లు అర్పించారు.దహన సంస్కారల సంధర్భంగా పాడెను ఎమ్మెల్యే స్వయంగా మోసారు.సర్పంచ్ బాబురావు కుటుంబానికి తక్షణ సాయంగా రూ.50వేలు అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ మృతదేహన్ని సందర్శించిన వారిలో మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, గుగులోత్ శ్రీను, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, వడ్డే అనంతరామయ్య, కట్ల శ్రీనివాసరావు, కొత్త తిరుపతయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, గమిడి నర్సింహరావు,కమలాపురం సర్పంచ్ ఉపసర్పంచ్ లు వడ్డె సులోచన, దూదిపాళ్ల భాస్కర్ రావు ఉన్నారు.



# వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ.మీడియా,మార్చి12,చింతూరు:**
చింతూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని చింతూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా మండల కేంద్రంలోని దివంగనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాము వద్ద పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండా రంగులతో ఉన్నటువంటి కేకును ఆనందోత్సాహాల మధ్య కట్ చేసి పండగ వాతావరణం లా ఆవిర్భావ దినోత్సవమును జరుపుకున్నారు. వైయస్సార్ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16 సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో.. మండల నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పటికీ పార్టీకి వెన్నంటి ఉంటూ పార్టీ కార్యక్రమాల లొ చురుకుగా పాల్గొంటున్న టువంటి కార్యకర్తలకు నాయకులకు అభినందనలు తెలియజేశారు. ... ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి , జడ్పిటిసి సభ్యులు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, మండల కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జక్రియ,మాజీ సొసైటీ చైర్మన్ శ్యామల విజయ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్కే ఖాదర్ షరీఫ్,చింతూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మరియు ఏజీ కోడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి, మడకం రాజమ్మ ,చింతూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కారం కన్నారావు, కుమ్మూరు గ్రామ పంచాయతీ సర్పంచి ముచ్చిక నాగార్జున, పేగ గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం చంద్రయ్య, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు కోట్ల కృష్ణ, మండల యువజన అధ్యక్షులు మడివి రాజు, చింతూరు పంచాయతీ రూరల్ పార్టీ అధ్యక్షులు కారం సాయిబాబా, చింతూరు పట్టణ పార్టీ అధ్యక్షులు ఇల్లా మురళి,



చింతూరు పట్టణ యూత్ అధ్యక్షులు రాణ.. అమీర్ షహేన్షా (పండు), చింతూరు గ్రామపంచాయతీ రూరల్ పార్టీ యువజన అధ్యక్షుడు పాండ్రు మహేష్, నాయకులు కాకా సీతారామయ్య,నరెడ్ల రామాంజనేయులు,ఎస. కరీముల్లా,మడకం రమేష్, మానె సత్యనారాయణ,మడివి పెంటయ్య,అచ్చే గణపతి, కారంపూడి శ్రీను, కారంపూడి రాజేష్, వేగి తోట శేఖర్, చట్టి శ్రీను,పోతనపల్లి,లక్కవరం,తులసిపాక గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం అంతంతోనే ప్రపంచం మనుగడ

**ఆధిపత్యం కోసమే అమెరికా యుద్ధకాండ**

**టీ మీడియా,మార్చి12,సింగరేణి(కారేపల్లి):** ప్రపంచం మనుగడ సాగించాలంటే అమెరికన్ సామ్రాజ్యవాదం అంతం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ అన్నారు. సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ సమావేశం కొండబోయిన ఉమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా – ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం అనేక అబద్దాలతో అన్యాయంగా జరుగుతున్న యుద్ధమన్నారు.ఇతర దేశాల సంపదను ఆక్రమించడం కోసం అమెరికా సాగిస్తున్న అధిపత్య యుద్ధమన్నారు. ఈ యుద్ధంతో భారతదేశంతో పాటు ప్రపంచంపై అనేక ప్రభావాలు చూపిస్తున్నాయి .ఈ విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చలనం లేని విధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. దీని పర్యసానంగా గ్యాస్, పెట్రోల్, డీజీల్ కొరత ఏర్పడి ధరలు విపరీతంగా పెరుగుతాయన్నారు. గల్ఫ్ దేశాల ఆయిల్ నిల్వలపై పెత్తనం కోసం అమెరికా – ఇజ్రాయిల్ భద్రత పేరుతో చేస్తున్న యుద్ధం భవిష్యత్తులో అనేక అనర్థాలకు, అనేక ఉగ్రవాద సంస్థలు పుట్టుకకు దారితీసి, ప్రపంచ శాంతికి విఘాతం కలుగనుందన్నారు. సామ్రాజ్యవాదం మనుగడలో ఉంటే ప్రపంచ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని దోపిడీ పెరుగుతుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అలీన విధానంతో పోరాడవలసిన భారత్, సామ్రాజ్యవాదులకు లొంగిపోయి నిర్ణయాలు జరుగుతున్నాయన్నారు. దేశంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని నుండి దృష్టి మర్చటానికి కులమత ప్రాంతీయ విభేదాలు సృష్టించి విభజించు పాలించు విధానాన్ని బీజేపీ అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల విస్మరించి, పేదలకు



వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేకంగా విధానాలపై ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అదే కమ్యూనిస్టుల ప్రస్తుత కర్తవ్యమన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా మారావు, నాయకులు తలారి దేవప్రకాష్, మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, కేసగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

**ఎంఈఓ జయరాజు**



**టీ మీడియా,మార్చి12,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లో ఈనెల 14 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు తెలిపారు. మండలంలోని 3 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 581 మంది విద్యార్థి ,విద్యార్థినులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. కారేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 201 మంది, తెలంగాణ మోడల్ పాఠశాలలో 190 మంది, కోమట్లగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్తో పాటు 9 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తిస్తారని చెప్పారు.పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయని, తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం నూతనంగా పరీక్షా కేంద్రాలకు వస్తున్న విద్యార్థులకు సంబంధించిన వస్తువులను భద్రపరచుకొనుటకు పరీక్షా కేంద్రం సమీపంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని. 100 మీటర్ల పరిధిలో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని తెలిపారు.

## ప్రాణాలు విడిచిన ప్రాణ స్నేహితులు..

**చంద్రుగొండ, మార్చి 12, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లాలో విషాద సంఘటన జరిగింది.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణ స్నేహితులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.. హైదరాబాద్కు వెళ్తున్న మరో స్నేహితుడికి సెండ్ ఆఫ్ చెప్పి వస్తూ ఆ ఇద్దరు తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయారు.. దీంతో ఇరు కుటుంబాలలో ఊహించని విషాదం అలముకుంది.. చిన్నప్పటి నుంచి కలిసి మెలిసి తిరిగిన వీరి స్నేహం మరణంలోనూ వీడలేదు.. ఒకరిపై మరొకరు పడి ప్రాణాలు కోల్పోయిన దృశ్యాలుచూసి ఊరంతా బోరుమంటుంది.మహబూబాబాద్ జిల్లా లక్షతండా వద్ద ఈ ప్రమాదం జరిగింది.. ఇద్దరు యువకులు బైక్ పై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది.. ఈ ప్రమాదంలో ఆ ఇద్దరి యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.. ప్రమాద సమయంలో ఒకరికొకరు హత్తుకొని ప్రాణాలు విడిచారు. మృతులు ఇద్దరు మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్, భిక్షంలుగా గుర్తించారు.. వీళ్లిద్దరూ మరో స్నేహితుడు హైదరాబాద్కు వెళ్తుండగా అతనికి సెండ్ ఆఫ్ చెప్పి బస్సు ఎక్కించి స్వగ్రామానికి తిరిగి వెళు తున్నారు.. ఈ క్రమంలో లచ్చుతండా వద్ద వీరు వెళ్తున్న బైక్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది.. ఇద్దరు స్నేహితులు ఒకరిపై మరొకరు పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు..చిన్నప్పటినుండి కలిసిమెలిసి తిరిగిన ఈ ఇద్దరు స్నేహితులు మరణంలోనూ స్నేహం వీడలేదు.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరు డెడ్ బాడీస్ ను పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.. ఆస్పత్రి పరిసరాలతో పాటు స్వగ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఏపూరి రాజీనామా

**-కాంగ్రెస్ పార్టీకి నష్టం**



**టీ మీడియా, మార్చి 12, కామేపల్లి:**కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలకు నిరసనగా కాంగ్రెస్ అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నానని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊట్కూరు గ్రామానికి చెందిన ఏపూరి మహేందర్ కుమార్ వెల్లడించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ వార్డు సభ్యులు రాయల లక్ష్మయ్య నివాస గృహంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రత్యర్థి దాడులకు భయపడకుండా కాంగ్రెస్ అభివృద్ధికి పాటుపడుతూ మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్, ఎంపీటీసీ లను గెలిపిస్తూ వస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ కోసం నిరంతరం పాటుపడే నాయకులు కార్యకర్తలకు మంత్రి, ఎమ్మెల్యే పర్యటనల వివరాలు, కాంగ్రెస్ కార్యక్రమాలు ఇతర విషయాల సమాచారం తెలపకుండా నియంత వ్యవహరిస్తున్నాడని అందుకే తాను కన్నతల్లి లాంటి కాంగ్రెస్ ఉండలేక రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఏపూరి రాజీనామాతో మండలంలో పలు గ్రామాల్లో బలంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాజీనామా చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దీంతో కాంగ్రెస్కి పలు గ్రామాల్లో భారీ నష్టం సంభవించే ప్రమాదం పొంచి ఉంది.




## గంజాయి, డ్రగ్స్ పై ఈగల్ టీమ్ అవగాహన సదస్సు

**టీ మీడియా, మార్చి 12, బూర్గంపహాడ్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గంజాయి,డ్రాక్స్ పై అవగాహన సదస్సును స్టేట్ ఈగల్ టిమ్" వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం ఈగల్ టీమ్ డీఎస్పీ శివన్ నాయుడు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మత్తు పై అవగాహన కల్పించారు. ప్రధానంగా హైదరాబాద్ కు వస్తున్న గంజాయి పెద్ద మొత్తంలో భద్రాద్రి వారధి మీదుగా రకరకాల ఉపాయాలతో చెక్ పోస్టులు దాటి వస్తున్నాయి అని, సమాచారం తెలిసిన ప్రజా ప్రతినిధులు,యువత సమాచారం ఇస్తే లక్షల మంది జీవితాల భవిషత్ కు సహకారుకులు అవుతారు అని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు అని కోరారు. గంజాయి, డ్రక్స్ వంటి మత్తు పదార్థాల పై ప్రతిజ్ఞ చేసి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రసాద్, స్థానిక ఎక్సైజ్ మేడ ప్రసాద్,గ్రామ ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుసింహరాజు తో పాటు ఈగల్ టీం అధికారులు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు,అబ్కారీ శాఖ సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది, పలువురు గ్రామ పెద్దలు, పాలకమండలి సభ్యులు, గ్రామ యువత, విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి

### అక్రమాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూదాన్ బాధితులు

**టీ మీడియా, మార్చి 12, ఖమ్మం :** ఖమ్మం వెలుగుమట్లలో నిజమైన భూదాన్ బాధితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా, కొంతమంది అనర్హులకు, అక్రమార్కులకు, పైరవీకారులకు పట్టాలు పంపిణీ చేశారని, అసలైన బాధితులకు తీవ్ర అన్యాయం జరిగిందని భూదాన్ భూముల బాధితులు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూదాన్ బాధితులు సత్యనారాయణ రెడ్డి, నరగాని కోటేశ్వరరావు, రవి, సీతారాములు, కళ్యాణి, కవిత, జయమ్మ లు మాట్లాడుతూ... 8 సంవత్సరాలుగా తాము వెలుగుమట్ల భూదాన్ భూములలో గుడిసెలు వేసుకుని, ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, కొందరు వ్యక్తులు తమ వద్ద డబ్బులు వసూలు చేసి ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు హడావుడిగా, సక్రమంగా సర్వే చేయకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించకుండా, కాలనీకి చెందని వారికి పట్టాలి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు..? ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా రాత్రింబవళ్లు చీకట్లో ఉండి పాములు, తేళ్ల మధ్య నివాసం గడిపి, నీళ్లు లేక, కరెంటు లేక అనేక ఇబ్బందులు పడ్డ తమలాంటి కుటుంబాలను గుర్తించకుండా అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని నిలదీశారు. సర్వం కూలిపోయి రోడ్డు పాలైన తమలాంటి వారికి అన్యాయం చేయటం సరైనది కాదన్నారు. మరొక్కసారి రీ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిరికొండ కల్యాణి, గాదె భాగ్యలక్ష్మి, పసుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పశువులకు గర్భకోశ

### వ్యాధి నివారణ శిబిరం

**టీ మీడియా, మార్చి 12, పినపాక**

మండలంలోని టీ.కొత్తగూడెం గ్రామంలో గురువారం పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ క్యాంప్, నట్టల మందు పంపిణీతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పినపాక పశు వైద్యాధికారి డాక్టర్ ఉజ్వల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువులను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సంబంధిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పశువులకు నత్తల నివారణ మందులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేసి రైతులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టి.కొత్తగూడెం సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ రావిల్ల నరసమ్మ, సెక్రటరీ బాదావత్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ మళ్ళింపుపై కఠిన చర్యలు

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**టీ మీడియా,మార్చి12,ఖమ్మం:**డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లను ఏ వ్యక్తి అయినా సరే అక్రమంగా నిల్వ చేయడం పూర్తిగా నిషేధించామన్నారు.హోటళ్ళు, రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్లను వినియోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు. వాణిజ్య అవసరాలకు కేవలం కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలని అదనపు కలెక్టర్ అన్నారు.డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా మళ్ళించిన వారిపై ఇసి యాక్ట్ 1955, సెక్షన్ 6ఎ కింద కేసులు నమోదు చేయడంతో పాటు తీవ్రమైన క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అన్నారు. సివిల్ సప్లయిస్ అధికారులు నిరంతరం దాడులు నిర్వహించాలన్నారు.నియమాలు ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు చేయలన్నారు.ఎల్పీజీ సబ్సిడీ లబ్ధిదారులందరూ వెంటనే ఇ-కేవైసి పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది అడిగినప్పుడు లబ్ధిదారులు తప్పనిసరిగా ఓటిపి అందించి సహకరించాలన్నారు.ఓటిపి ఇవ్వకపోతే, సబ్సిడీ నిలిపివేయబడే అవకాశం ఉందని తెలిపారు. ఇ-కేవైసి చేయించుకోకపోతే భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ సరఫరా నిలిపివేయబడుతుందని అన్నారు. లబ్ధిదారులు అత్యంత త్వరగా సమీప గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఇ-కేవైసి పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగం గురించి సమాచారం ఉన్న వారు



వెంటనే సివిల్ సప్లయిస్ విభాగానికి లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని అదనపు కలెక్టర్ కోరారు. సర్కారు సబ్సిడీపై అందించే డొమెస్టిక్ సిలిండర్లు కేవలం సాధారణ గృహ వినియోగదారుల కోసం మాత్రమే అని, వాటిని వాణిజ్య అవసరాలకు దుర్వినియోగం చేయడం ప్రభుత్వానికి, సామాన్య ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని ఆదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలి

**-వ్యవసాయ, అధికారి**

**ఇంటూరి భాస్కర్**

**టీ.మీడియా,మార్చి12, కామేపల్లి**

:రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ , అధికారి ఇంటూరి భాస్కర్ రైతులకు సూచించారు. ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోనే కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల రైతు వేదికలో ఆత్మ పథకం కింద రైతులకు గురువారం నాడు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు విచ్చలవిడిగా యూరియా వినియోగించటం వలన భూమి, నీరు, వాతావరణం కాలుష్యం అవుతుందని, దీని ఫలితంగా దిగుబడి తగ్గుతుందని అందువలన రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలని కోరారు. వివిధ పంటలో ఎరువులు ఎప్పుడు వేసుకోవాలి, ఎంత మోతాదులో వేసుకోవాలి, నానో యూరియా, నానో డి ఏ పి వల్ల ఉపయోగాలను వివరించారు.

అధిక సాంద్రత, పత్తి వల్ల ఉపయోగాలు, నిషేధిత ప్రత్తి గురించి వివరించారు. ఖమ్మం డివిజన్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను పాటించాలని కోరారు. ఎప్పుడు ఒకే రకమైన పద్ధతులు పాటించటం వలన అధిక దిగుబడి సాధించకపోగా నష్టాల బారిన పడవలసి వస్తుందన్నారు.వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ రైతులకు వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయ పద్ధతులు ,ఆయిల్ ఫామ్ పంటల సాగు విధానం గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనైనది. రైతు శిక్షణ కేంద్రం ఖమ్మం వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్ ,మండల వ్యవసాయ అధికారి బి. తార దేవి, ఉద్యాన అధికారి ఆకుల వేణు, రైతులకు నానో టెక్నాలజీ గురించి నానో యూరియా ,నానో డి. ఏ. పి,అధిక యూరియా వాడకం వలన కలిగే నష్టాలు, అక్రమ హెచ్ .టి. బి టి పత్తి సాగు తో సమస్యలు, ఆయిల్ పామ్ సాగు విధానాలు , ప్రభుత్వ రాయితీలపై వివరించారు. వెంకటేశ్వరరావు , ఆకుల వేణు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం కలిగినదని, కోతుల బెడద తక్కువగా ఉండే పంటగా కూడా ఇది ప్రసిద్ధి చెందిందని చెప్పారు. ఈ పంటకు సరైన మార్కెట్ సౌకర్యం ఉండటంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు విధానాలు, మొక్కల నాటడం, నిర్వహణ , రాయితీల వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఖమ్మం డివిజన్ దిరిశాల వెంకటేశ్వరరావు, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు, ఉద్యానవన శాఖ అధికారి ఏ .వేణు, కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి .తారా దేవి ,వ్యవసాయ విస్తరణ అధికారులు బి .జగదీశ్వర్ ,బి .భాస్కర్ , హార్టికల్చర్ విస్తరణ అధికారి సత్యేంద్ర , మండల అభ్యుదయ రైతులైన రామ్ రెడ్డి కృష్ణారెడ్డి ,నూతలపాటి సత్యనారాయణ ,ఎడ్లపల్లి శేషగిరిరావు, బైరెడ్డి యుగంధర్ రెడ్డి ,శేఖర్, అల్లరి సంపత్, తుమ్మలపల్లి రాంబాబు, కొనకంచి నాగేశ్వర్ రావు, రాయల కోటయ్య, హత్కర్ కిషన్, భూక్యా మోహన్ లాల్, తుమ్మలపల్లి చిన్న వీరయ్య, రాయల విజయ్, చెరుకుమళ్ళ బుచ్చయ్య పాల్గొన్నారు.

## అక్క మృతితో దుఃఖంలోనూ పరీక్ష రాసిన చెల్లెలు



**టీ మీడియా, మార్చి 12, మధిర :**అక్క మరణంతో తీవ్ర దుఃఖంలో మునిగిపోయినా, తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరైన ఓ విద్యార్థిని మనసును కదిలించే ఘటన మధిరలో చోటుచేసుకుంది.మధిర ప్రాంతానికి చెందిన చంద్ర హాసిని అనే విద్యార్థిని ఖమ్మం లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాస్తోంది. అయితే బుధవారం మధిర సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె అక్క శరణ్య దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయింది.అక్క ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అయినప్పటికీ తన విద్యను ఆపకూడదనే సంకల్పంతో, కన్నీళ్లు ఆపుకుంటూ చంద్ర హాసిని పరీక్షా కేంద్రానికి వెళ్లి ఇంటర్ ఫస్ట్ ఇయర్ కెమిస్ట్రీ పరీక్షను రాసింది.తీవ్ర మనోవేదన మధ్య కూడా ధైర్యంగా పరీక్ష రాసిన హాసిని పరిస్థితి అక్కడున్న వారందరినీ కదిలించింది. ఆమె పట్టుదల, ధైర్యాన్ని పలువురు అభినందించారు.అక్కను కోల్పోయిన దుఃఖంలోనూ భవిష్యత్తు కోసం పరీక్ష రాసిన ఈ విద్యార్థిని ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,లి పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మైనారిటీ సోదరులు ఒక్కపొద్దులు రోజా ఉంటూ అల్లాను ప్రార్థిస్తూ, సర్వ మత ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రార్థనలు చేస్తూ, పవిత్రమైన మనస్సు చాటుతున్నందుకు అభినందనలు తెలిపారు. అల్లా మైనార్టీ సోదరుల కోరిక తీర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవానికి అండదండలుగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గ పరిధిలో సుమారు 200 కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మైనారిటీ సోదరీమణులు కుట్టు మిషన్లతో వారి నైపుణ్యాన్ని ఉపయోగించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళలు కూడా సంపాదించడం ప్రారంభించిన తర్వాత కుటుంబాలు మరింత ఆర్థికంగా స్థిరపడతాయని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూలి పవిత్ర రంజాన్ నెలలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గానికి చెందిన 163 మంది ముస్లిం మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను, కూసుమంచి మండల మస్జిద్ కమిటీలకి 350 రంజాన్ గిఫ్ట్ పాకెట్స్ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.